కేటీఆర్‌ను కలిసిన మురళీధర్‌రెడ్డి

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న యాళ్ల మురళీధర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత నెల 25న లగచర్ల గిరిజనులకు మద్దతుగా మానుకోటలో నిర్వహించిన మహాధర్నాను విజయవంతం చేయడంలో మురళీధర్‌రెడ్డి ప్రత్యేక కృషి చేశారని, నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కేటీఆర్ పేర్కొన్నట్లు తెలిపారు.

కిరాణా షాపులో చోరీ..!

- అనుమానంతో ఇద్దరు మహిళలను కట్టేసి కొట్టిన వైనం
- కేసు నమోదు చేసిన పోలీసులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: కిరాణా షాపులో చోరీ జరగగా, యజమాని అనుమానంతో ఇద్దరు మహిళలను స్తంభానికి కట్టేసి కొట్టిన ఘటన మండలంలో జరిగింది. రూరల్ ఎస్సై దీపిక కథనం ప్రకారం.. మండలంలోని ఉత్తరతండా జీపీ శివారు నేతాజీతండాకు చెందిన గుగులోత్ వీరన్న కిరాణా షాప్ నిర్వహిస్తున్నాడు. శనివారం షాపులో రూ. 15వేలు చోరీకి గురయ్యాయి. ఈ క్రమంలో అదే తండాకు చెందిన మహిళలు బోడ కమ్లి, లక్ష్మి షాపులో చోరీ చేశారనే అనుమానంతో తండాలో వారిని పట్టుకుని గుగులోత్ వీరన్న, అతడి భార్య కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టినట్లు తెలిపారు. గ్రామస్తులు 100కు డయల్ చేయగా పోలీసులు తండాకు వెళ్లి విచరాణ చేపట్టినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు వీరన్న, అతడి భార్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లిటిల్ టీచర్ విధానాన్ని ప్రోత్సహించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి

కురవి: విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

కురవి, డిసెంబర్ 7: పాఠశాలల్లో లిటిల్ టీచర్ విధానాన్ని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, తద్వారా విద్యార్థుల్లో సబ్జెక్టుపై భయం తొలగిపోయి ఇష్టం పెరుగుతుందని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం సీరోలు మండలం కొత్తూరు(సీ) ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థుల నోట్‌బుక్స్‌ను పరిశీలించి సబ్జెక్ట్ పరమైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. గ్రూపు రీడింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. అనంతరం కాంపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో పాటు భోజనం చేశారు. మోద్గులగూడెం ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో వివరించారు. కార్యక్రమంలో సీరోలు ఎంఈవో ఇస్లావత్ లచ్చిరాంనాయక్, ఏసీజీ మండుల శ్రీరాములు, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, హెచ్ఎం అరుణ, వీరన్న, సత్యనారాయణ, విద్యాసాగర్, రాజ్యలక్ష్మి, ముంతాజ్ బేగం, రహీముద్దీన్, భిక్షం పాల్గొన్నారు. అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు దేవానాయక్ డీఈవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొన్ని పాఠశాలల్లో తాగునీటి వసతి, మధ్యాహ్న భోజనం అమలు కావడంలేదని, మెనూ పాటించడం లేదన్నారు. తండాల్లోని పాఠశాలల్లో వంతులవారీగా టీచర్లు బడికి వెళ్లకుండా ఎగ్గొడుతున్నారన్నారు. పర్యవేక్షణ లేక కొందరు టీచర్లు చిట్టీల వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

చాప్టర్ల వారీగా పరీక్షలు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్: పదో తరగతి విద్యార్థులకు చాప్టర్ల వారీగా పరీక్షలు నిర్వహించాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక తరగతులను ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా టీచర్లు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం మంచి ఉత్తీర్ణ సాధించేవిధంగా దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేశ్‌బాబు, టీచర్లు విష్ణువర్ధన్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీశ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సతీశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యా నాయక్

ఆర్మీ జవాన్ కుటుంబానికి పరామర్శ

డోర్నకల్, డిసెంబర్ 7: మున్సిపాలిటీ పరిధి యాదవ్‌నగర్‌కు చెందిన ఆర్మీ జవాన్ కొదిరిపాక సతీశ్ పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తా ఆర్మీ బేస్ క్యాంపులో ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతడి కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ నాయకుడు మల్లేశంను రెడ్యానాయక్ పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ పాండునాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అజిత్ మియా, బీఆర్ఎస్ నాయకులు మాన్యు పాట్ని, కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, తవ్వ వరలక్ష్మి, బొర్ర శ్రీను, చంటి, గౌస్, విలియం, రమేశ్ ఉన్నారు.

వధూవరులకు రెడ్యానాయక్ ఆశీర్వాదం

మరిపెడ: ఎల్లంపేటకు చెందిన గండి వెంకటేశ్వర్లు కుమారుడు భార్గవ్-లలిత వివాహం మానుకోటలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. డీఎస్ రవిచంద్ర, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీను, రఫు, గండి మహేశ్ ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొర్రూరు, డిసెంబర్ 7: విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా తొర్రూరు పట్టణంలోని సాయినగర్, అన్నారం రోడ్డు, టీచర్స్ కాలనీ, మహబూబాబాద్ రోడ్డు సర్వేనగర్ ప్రాంతాల్లో నేడు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గంగారం, డిసెంబర్ 7: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన ఇల్లందులో జరిగింది. మండల కేంద్రానికి చెందిన భూర్క యాదగిరి, పర్షక వీరస్వామి ఇల్లందు సమీపంలోని పూసపల్లి గ్రామంలో దినకర్మలకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో వెనుక నుంచి కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదగిరి తలకు గాయం కాగా, వీరస్వామి కుడి చేతి కీళ్లు విరిగిందని, వెంటనే దవాఖానకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వెంకటరెడ్డి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా సీనియర్ వైద్యుడు మాధవపెద్ది వెంకటరెడ్డి (75) శనివారం హైదరాబాద్‌లో మృతి చెందారు. జిల్లాలోని గూడూరు మండలం అప్పరాజుపల్లికి చెందిన ఆయన పట్టణ ప్రజలకు 30 ఏండ్లుగా వైద్యం అందించారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ కోరారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారం నేడు నిర్వహించనున్నట్లు మార్కెట్ సెక్రటరీ షంశీర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్‌గా మదన్ గోపాల్ లోయ, సభ్యులుగా ఏకాంబ్రం, కందయ్య, శైలజ, వెంకటేశ్వర్లు, మల్లయ్య, సులోచన, నర్సింహారావు, బిక్కునాయక్, నర్సయ్య వెంకన్న, శాసీం, రాములు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసిరి సీతక్క, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్ హాజరవుతారన్నారు.

కేసముద్రం మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రక్రియ

కేసముద్రం, డిసెంబర్ 7: కేసముద్రం గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు ప్రక్రియ ప్రారంభించాలని ఉత్తర్వులు వెలువడినట్లు ఎంపీడీవో క్రాంతి శనివారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విలీన గ్రామాలైన కేసముద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్, ధనసరి, అమీనాపురం, సబ్‌స్టేషన్ తండాల్లో గ్రామసభలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

'ఎమ్మెల్యే శంకర్‌పై చర్య తీసుకోవాలి'

నర్సింహులపేట, డిసెంబర్ 7: వెలమ కులస్తులపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే వీర్నపల్లి శంకర్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కులస్తులు ఫిర్యాదు చేశారు. బాధ్యతగల వ్యక్తి ఈవిధంగా దూషించడం సరికాదన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics and male warden for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474.
NTW-326564

SKY ASSOCIATES- WANTED

★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-000

WANTED

★ **Wanted** Assistant Doctors, Accountants, Front office Executive, Insurance Executives CCTV manager, supervisor House keeping Security officer, Lift Boys for a reputed Hospthal Cont: **7337222112, 7337313271**.
NTW-14629.

WANTED

★ **Wanted** senior Business Development manager with Hospital Experience for a Reputed hospital, cont: **9347483888**.
NTW-14917

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

WANTED

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: ప్రభుత్వం సన్న రకాలతో పాటు దొడ్డు వడ్లకు సైతం బోనస్ ప్రకటించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే తాజ్‌పాషా అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే సన్నాలకు మాత్రమే బోనస్ ప్రకటించడం సరైనది కాదన్నారు. కొనుగోలు నిర్వాహకులు సైతం రైతుల వద్ద తూకం ఎక్కువ పెట్టి దోపిడీ చేస్తున్నారని, వెంటనే అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చారీ, హరీశ్, ఎల్లయ్య, విమల, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

పెళ్లి ఊరేగింపులో కొట్లాట

ఇద్దరిపై కేసు నమోదు

నర్సింహులపేట, డిసెంబర్ 7: పెళ్లి ఊరేగింపులో కొట్లాట జరగడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ శనివారం తెలిపారు. మండలంలోని వంతడపలలో వివాహ వేడుక అనంతరం రాత్రి పెళ్లి ఊరేగింపులో అదే గ్రామానికి చెందిన ముండ్ల ఉపేందర్, మహేశ్ కలిసి డీజే ఆగకుండా వెళ్లడంతో కమటం వెంకన్న, లింగన్నపై దాడి చేసి కొట్టారు. వెంకన్న ఫిర్యాదు మేరకు ఉపేందర్, మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: ఉద్యోగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చిన కానిస్టేబుళ్లు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉంటూ పైస్థాయి ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, నూతన కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నేడు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

కురవి, డిసెంబర్ 7: మండలంలోని అయ్యగారి పల్లిలో 26 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రూనాయక్ శంకుస్థాన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

చెట్లతోనే మానవ మనుగడ : జడ్జి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 7: చెట్లు మానవాలికి సంపూర్ణ గాలి అందిస్తుందని, ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తుందని జడ్జి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని శనిగపురంలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చెట్లు ఎక్కువగా ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అమ్మ పేరుతో లక్ష మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్న దైద వెంకన్నను అభినందించారు. వేణుగోపాల్, రామాలయ కమిటీ చైర్మన్ వీరేందర్, ఉపేంద్రమ్మ, యమున, రాములు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

కేసముద్రం: మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం, డిసెంబర్ 7: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం పట్టణ శివారు అనంతారం ఆదర్శ పాఠశాలలో టింకరింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి యువత క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యం వైపు పయణించాలన్నారు. ప్రణాళికా ప్రకారం చదివి మంచి స్కిల్స్‌ను పెంచుకోవాన్నారు. డీఈవో రవీందర్‌రెడ్డి, సైన్స్ అధికారి అప్పారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు, టీచర్లు, విద్యార్థులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా నడివాడలోని అంగన్‌వాడీ విద్యార్థులకు ఎమ్మెల్యే మురళీనాయక్ దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఆహ్లాదకరణ వాతావరణం కల్పించాలని, ప్రీ ప్రైమరీ స్కూల్‌గా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానలో మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వైద్యులతో కలిసి ప్రారంభించారు. ప్రతి గురువారం ట్రాన్స్‌జెండర్లు మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వినియోగించుకోవాలన్నారు. కేసముద్రం మండలం అమినాపురంలో కబడ్డీ ఆడి సీఎం పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్నారు. చంద్రుతండాలో జీపీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి: ప్రభుత్వ విప్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

మరిపెడ, డిసెంబర్7: మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో కమిషనర్ కే నరేశ్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో రూ.25 కోట్లతో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని, వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. 15 ఫైనాన్స్ నుంచి మంజూరైన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మున్సిపాలిటీకి వాహనాలు కొనుగోలు చేయాలని తీర్మానించారు. సమావేశంలో మున్సిపాల్ చైర్మ్ పర్సన్ గుగులోత్ సింధూరా రవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యేకు వినతి

పెండింగ్‌లో ఉన్న తమ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మరిపెడ మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో పని చేసే పారిశుధ్య కార్మికులు శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గుడెల్లి మంగమ్మ, లచ్చమ్మ, ఎల్లమ్మ, జినక అజిత, కందుల జయమ్మ, మంగమ్మ, అమ్మి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

బియ్యం అందిస్తున్న లక్ష్మణ్‌నాయక్

గార్ల, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని తహసీల్దార్ బజార్‌కు చెందిన దొండ నంద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా గార్లలోని విశ్వశాంతి విద్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న రాజేశ్వరి భర్త రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను విద్యాలయం టీచర్లు పరామర్శించారు. అనంతరం రూ.16,400 ఆర్థిక సాయం అందించారు.

మరిపెడ: బంద్ పాటించి నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, మరిపెడలో బంద్ నిర్వహించి నిరసన

గూడూరు/ మరిపెడ, డిసెంబర్7: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో డ్రైవర్లు శనివారం బంద్ పాటించారు. మండల కేంద్రంలో కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందించారు. ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు బానోత్ హరి, టౌన్ అధ్యక్షుడు దుర్గాల సోమశేఖర్ మాట్లాడారు. బండారి వెంకన్న, రామోజీ, అజ్జూ, వెంకన్న, నర్సయ్య, రఫీ, సుగునాకర్, వెంకన్నచారి, రాహుల్, వీరస్వామి, మహమూద్ పాల్గొన్నారు. అదేవిధంగా మరిపెడలోని ఆటో డ్రైవర్లు బంద్ పాటించి నిరసన తెలిపారు.మరిపెడ, మహబూబాబాద్ అడ్డ ఆటో డ్రైవర్ల అధ్యక్షులు యాకూబ్, హచ్చు, గౌరవ అధ్యక్షులు మక్సూద్, సీతయ్య, వినోద్, సక్రు పాల్గొన్నారు.

మెగా లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

డోర్నకల్, డిసెంబర్ 7: మహబూబాబాద్ కోర్టులో ఈ నెల 9 నుంచి 14 వరకు నిర్వహించనున్న మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ సీఐ భూక్యా రాజేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో యాక్సిడెంట్, ఘర్షణ, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన, దొంగతనం కేసులు కాంప్రమైజ్‌తో క్లోజ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

పెద్దవంగర, డిసెంబర్ 7: విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్‌శాఖ డీఈ మధుసూదన్ అన్నారు. శనివారం పోచంపల్లిలో వ్యవసాయ క్షేత్రాల్లో 'పొలంబాట'లో భాగంగా రైతులకు ఆయన అవగాహన కల్పించారు. విద్యుత్ సంబంధిత సమస్యలుంటే రైతులు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు, అధికారులకు నేరుగా చెప్పాలన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీల నిర్వహణ ఎట్లా?

పట్టింపులేని మండల అధికారులు

నర్సింహులపేట, డిసెంబర్ 7: మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం పాఠశాలస్థాయి క్రీడా పోటీలను ఎంఈవో రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. ఈ నెల 10 నుండి 12 వరకు మండలస్థాయిలో ఎంపికైన వారికి 16 నుంచి 18 వరకు కబడ్డీ, వాల్‌బాల్, ఖోఖో, ఫుట్‌బాల్, యోగా పోటీలు నిర్వహించాలని జిల్లాస్థాయి అధికారులు షెడ్యూల్ చేశారు. ఇదంతా బాగానే ఉన్న క్రీడా నిర్వహణ బాధ్యలు తీసుకోవాల్సిన మండల ప్రత్యేకాధికారి చైర్మన్, ఎంపీడీవో కన్వీనర్‌లు ఇప్పటి వరకు ఎలాంటి క్రీడా ప్రాంగణం పనులు చేయించకపోవడంతో ఎలా నిర్వహిస్తారని మండల పీఈటీలు, పీడీలో అవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు వచ్చే నిధుల వివరాలు చెప్పకపోవడం, క్రీడా కోర్టులు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన పనులు ఎవరు చేస్తారని క్రీడా టీచర్లు ఆలోచిస్తున్నారు.

డోర్నకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని నిరసన

డోర్నకల్, డిసెంబర్ 7: మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని రజక సంఘం అధ్యక్షుడు పగిళ్లపల్లి లచ్చయ్య అన్నారు. శనివారం గాంధీ సెంటర్‌లో సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన డోర్నకల్‌లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ ఇందుకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇస్త్రీ షాపుల అధ్యక్షుడు పగిళ్లపల్లి వెంకన్న, పట్టణ సెక్రటరీ కనకయ్య, సభ్యులు రాములు, గౌరవ సలహాదారుడు కొలిపాక పుల్లారావు పాల్గొన్నారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను డోర్నకల్‌లోనే నిర్మించాలని అమ్మపాలెం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు కాపరబోయిన సత్యనారాయణ సికింద్రాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందించి రాష్ట్ర చీఫ్ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడారని, ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా పోస్టులను భర్తీ చేయాలి

నెల్లికుదురు, డిసెంబర్ 7: స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వంద శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డీఈవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 100 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్